బాలలు నేరాలకు దూరంగా ఉండాలి

వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 9: బాలలు చెడు స్నేహం జోలికి వెళ్లొద్దని, నేరాలకు దూరంగా ఉండాలని వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్ సూచించారు. అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో ఆటోనగర్‌లోని బాలుర పరిశీలక గృహంలో సమాజంలో బాలల నేరాల నివారణపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హోం సూపరింటెండెంట్ వి.శ్రీదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పిల్లలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవిస్తూ క్రమశిక్షణతో నడుచుకోవాలని సూచించారు. ఓ బాలుడు ఏదైనా నేరం చేస్తే అతడి కుటుంబ సభ్యులు సమాజంలో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ప్రతి బాలుడు జీవితాన్ని మార్గనిర్దేశం చేసే ప్రేరణాత్మక కథలు, పెద్దల నుంచి మానవీయ విలువలు తెలుసుకుంటూ ఎదగాలని సూచించారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మాజీ చైర్మన్ మండల పరశురాములు మాట్లాడుతూ బాలలు నేరాలకు పాల్పడానికి వారి కుటుంబ ఆర్థిక, మానసిక పరిస్థితులు, సమాజంలో అసహాయ బాలల అభివృద్ధిపై ఉండే నిర్లక్ష్యం ప్రధాన కారణమన్నారు. బాలల అభివృద్ధి కోసం ప్రతి స్వచ్ఛంద సంస్థ ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. సదస్సులో ఉపాధ్యాయులు వి.చందర్‌రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్

విధులకు ఆటంకం కలిగించిన ఒకరిపై కేసు

నర్సంపేట, ఏప్రిల్ 9: విధులకు ఆటంకం కలిగించిన ఒకరిపై కేసు నమోదు చేసినట్లు నర్సంపేట టౌన్ సీఐ రమణమూర్తి తెలిపారు. పట్టణంలోని పాకాల రోడ్డులో ఉన్న భద్రకాళీ చికెన్ సెంటర్ వద్ద రెండు కార్లు ఢీకొన్నాయి. పెట్రోలింగ్ విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది బుధవారం సాయంత్రం ఘటనా స్థలానికి చేరుకున్నారు. విచారిస్తున్న క్రమంలో పక్కనే ఉన్న బొబ్బాల పృథ్వీరాజ్ మద్యం మత్తులో పోలీస్ సిబ్బంది విధులకు ఆటంకం కలిగించాడు. వారి ఫిర్యాదు మేరకు పృథ్వీరాజ్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

టైలరింగ్ హబ్‌ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి

సమీక్షిస్తున్న మేయర్ గుండు సుధారాణి

వరంగల్, ఏప్రిల్ 9: ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా గ్రేటర్‌లో టైలరింగ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు. గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం ఆమె మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్లతో సమీక్షించారు. దుస్తులు కుట్టడానికి వీలుగా కటింగ్ చేసి అందించడంతోపాటు కాజా, బటన్స్ కుట్టే మిషన్లను రూ. 20 లక్షలతో వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో రెండు యూనిట్లను బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. వన్ డిస్ట్రిక్ట్ - వన్ ప్రొడక్ట్ స్కీంలో భాగంగా ప్రభుత్వం వరంగల్ జిల్లాకు మిర్చి ప్రొడక్ట్ ఎంపిక చేసి, రూ. కోటి నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో మిర్చి పౌడర్ యూనిట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేయాలన్నారు. మహిళలకు సారీ రోలింగ్, టైలరింగ్ టై అండ్ డై మగ్గం వర్క్స్ హ్యాండ్ ఎంబ్రాయిడరీకి సంబంధించిన శిక్షణను బల్దియాకు చెందిన కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించాలన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 10, తూర్పులో 10, వర్ధన్నపేటలో 6, పరకాలలో 3 శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. బల్దియా కార్యాలయ పరిధిలోని ఖాళీ ప్రదేశాల్లో పండ్ల మొక్కలు నాటి, సంరక్షణను మహిళా సంఘాలకు అప్పగించాలని మేయర్ ఆదేశించారు. సమీక్షలో బల్దియా కార్యదర్శి అలివేలు, హార్టికల్చర్ అధికారులు రమేశ్, లక్ష్మారెడ్డి, టీఎంసీ రమేశ్, సీవోలు శ్రీలత, సఫియా, రమ, సకినాల రమేశ్, నాగరాజు, రాజ్‌కుమార్, ఈలీ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

అవగాహన కల్పిస్తున్న అనిల్‌కుమార్

కాశీబుగ్గ, ఏప్రిల్ 9: వేసవిలో వచ్చే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు, సూచనలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డిప్యూటీ మాస్ మీడియా అధికారి అనిల్‌కుమార్ సూచించారు. వరంగల్ 3వ డివిజన్ పైడిపల్లిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని బుధవారం ఆయన సందర్శించి రొటీన్ ఇమునైజేషన్ సెషన్‌ను పర్యవేక్షించారు. ఎండ కాలంలో వచ్చే సాధారణ ఆరోగ్య సమస్యలు హీట్ స్ట్రోక్, నీళ్ల, బంక విరోచనాలు, చర్మవ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్రతి ఆరోగ్య మందిరంలో ఓఆర్ఎస్ కార్నర్ నిర్మించాలని, ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా వెంటనే తగిన చికిత్సలు అందించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని, ఆశ కార్యకర్తలతో సహా అందరూ సమయపాలన పాటించాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త యశోద, ఆశ కార్యకర్తలు తిరుపతమ్మ, జ్యోతి, అనిత, ప్రభ, పద్మ, సుమలత, గాయిత్రి పాల్గొన్నారు.

పూలే జయంతిని జయప్రదం చేయాలి

గిర్మాజీపేట, ఏప్రిల్ 9: మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ములుగురోడ్ జంక్షన్‌లోని జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాల అలంకరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పుష్పలత తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, కులసంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు.

'బకాయిలు వెంటనే చెల్లించాలి'

ఖానాపురం, ఏప్రిల్ 9: పంచాయతీ సిబ్బంది వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు ఉస్మాన్ పాషా డిమాండ్ చేశారు. ఈ మేరకు సమ్మె నోటీసును ఎంపీడీవో సునీల్‌కుమార్‌కు బుధవారం అందజేశారు. సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం బాధ్యులు శ్రీను, భిక్షపతి, విజయ్‌మోహన్, వెంకటమ్మ, శాంతమ్మ, యాకూబీ, పార్వతి, ప్రసన్న, కవిత పాల్గొన్నారు.

'కొండేటిని అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలి'

వర్ధన్నపేట, ఏప్రిల్ 9: శ్రీరామ నవమి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్‌ను అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం వర్ధన్నపేటలోని అంబేద్కర్ సెంటర్‌లో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఇన్‌చార్జి బిర్రు మహేందర్ మాట్లాడుతూ గ్రామంపై ఉన్న అభిమానంతో శ్రీధర్ వేడుకలకు వస్తే నిర్వాహకులు ఆయనను కనీసం వేదిక వద్దకు పిలువలేదన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్ : ఎంఈవో

వర్ధన్నపేట, ఏప్రిల్ 9: విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎంఈవో మామిండ్ల శ్రీధర్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం, ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉత్తమ పౌరులుగా తయారయ్యేలా విద్యార్థులకు మానవతా విలువలు తెలియజేయాలని టీచర్లకు సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-326545

PLOT FOR SALE
★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777135 MULUGU
9182777135 MAHABUBABAD
9182777557 JANGAON
9182777565

నర్సంపేట : మార్కెట్ యార్డులో తడిసిన మక్కలను దగ్గరకు చేరుస్తున్న మహిళా రైతులు

చెడగొట్టు వాన

- నర్సంపేటలో దంచికొట్టిన వర్షం
- మార్కెట్‌లో తడిసిన మక్కలు
- అన్నదాతలకు తీవ్రనష్టం

నర్సంపేట, ఏప్రిల్ 9: నర్సంపేటలో మంగళవారం రాత్రి వర్షం దంచికొట్టింది. ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. సుమారు గంట పాటు కురిసిన అకాలవర్షం అన్నదాతను కోలుకోలేని దెబ్బతీసింది. మామిడి, మక్కజొన్న, మిర్చి, పసుపు, వరి పంటలకు తీవ్రంగా నష్టం వాటిల్లింది. వర్షానికి నర్సంపేట పట్టణంతోపాటు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పలు గ్రామాల్లో చేతికొచ్చిన మక్కజొన్న, వరి పంటలు నేలవాలాయి. పలు గ్రామాల్లో ఇంటి పైకప్పు రేకులు ఎగిరిపోవడంతో పాటు విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. పట్టణంలోని ద్వారకాపేట, మండలంలోని ముగ్దుంపురం, ఇటుకాలపల్లి, రాజపల్లి, లక్నేపల్లి, గురిజాలలోని మామిడితోటల్లో కాయలు వర్షానికి నేలరాలాయి. దీంతో మామిడి రైతులు ఆర్థికంగా నష్టపోయారు. మండలంలోని మహేశ్వరం, లక్నేపల్లి గ్రామ శివారు నర్సంపేట-వరంగల్ ప్రధాన రహదారి, నర్సంపేట-మల్లంపల్లి ప్రధాన రహదారుల్లో రాత్రి వీచిన ఈదురుగాలులకు పలుచోట్ల పెద్ద చెట్లు విరిగిపడ్డాయి. వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. బుధవారం ప్రధాన రహదారులపై అడ్డంగా పడిన చెట్లను స్థానికులు తొలగించారు.

మార్కెట్‌లో మక్క రైతు కన్నీరు

పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో మక్కలు ఆరబోసిన రైతులు కన్నీరుపెట్టుకున్నారు. చెడగొట్టు వానతో ఆరబోసిన మక్కలు తడిసిపోయాయి. అదేవిధంగా భారీ వర్షానికి వరదలో మక్కలు కొట్టుకపోయాయి. మక్కలను కాపాడుకునేందుకు రైతులు తీవ్ర ప్రయత్నాలు చేశారు. అయినప్పటికీ చాలా వరకు వరదలోనే కొట్టుకుపోయాయి. దీంతో రైతులు లబోదిబో మంటూ కన్నీరుమున్నీరుగా విలపించారు.

నల్లబెల్లి: ఈదురుగాలులకు దెబ్బతిన్న మక్కజొన్న పంటను పరిశీలిస్తున్న ఏవో రజిత

పర్వతగిరి: చింతనెక్కొండలో బొప్పాయి తోటను పరిశీలిస్తున్న ఉద్యాన శాఖ అధికారి

ఈదురుగాలులకు పంట నష్టం

నల్లబెల్లి/ఖానాపురం/పర్వతగిరి: రెండు రోజులుగా వీచిన ఈదురుగాలులకు నల్లబెల్లి మండలంలోని 80 ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లు ఏవో రజిత తెలిపారు. మండలంలోని మేడేపల్లి, నారక్కపేట, గోవిందాపూర్, నల్లబెల్లి, అర్వయ్యపల్లిలో దెబ్బతిన్న పంటలను ఆమె పరిశీలించారు. మండలంలో 70 ఎకరాల్లో మక్కజొన్న, 10 ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నట్లు చెప్పారు. నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు చెప్పారు. అలాగే, ఈదురుగాలులతో కూడిన వర్షానికి ఖానాపురం మండలంలో వరి పంట భారీగా నేలవాలింది. మక్కజొన్నతోపాటు ఇతర పంటలు దెబ్బతిన్నాయి. నష్టపోయిన పంటలను ఏవో శ్రీనివాస్‌తోపాటు డీసీసీ అధికార ప్రతినిధి రవీందర్‌రావు పరిశీలించారు. భారీ గాలులకు పర్వతగిరి మండలంలోని చింతనెక్కొండలో నల్లపు వెంకట్రామనర్సయ్యకు చెందిన రెండు ఎకరాల బొప్పాయి పంట ధ్వంసమైంది. లక్ష రూపాయల పంటనష్టం జరిగినట్లు బాధిత రైతు వాపోయాడు. పర్వతగిరికి చెందిన రైతు కరీమిల్ల సోమేశ్వరరావుకు చెందిన 11 ఎకరాల్లో మామిడి కాయలు పెద్ద ఎత్తున రాలిపోయాయి. డివిజనల్ హార్టికల్చర్ అధికారి తరుణ్ పంటలను సందర్శించారు.

నర్సంపేట: రాజపల్లిలో ఈదురుగాలులు, వర్షానికి నేలకొరిగిన మక్కజొన్న

ఖానాపురం: కింద పడిపోయిన వరి పంట

ఎర్రచెరువుతండాలో ఇల్లు కూలిపోయి ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్న బాధితురాలు

కన్నెత్తి చూడని అధికారులు

- ఈదురుగాలులకు పెద్ద సంఖ్యలో ఇండ్లు ధ్వంసం
- నిరాశ్రయులైన బాధిత కుటుంబాలు

నల్లబెల్లి, ఏప్రిల్ 9: ఈదురుగాలులతో ఇండ్లు కూలిపోతే అధికారులు కనీసం కన్నెత్తి చూడడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు రోజులుగా నర్సంపేట నియోజకవర్గంలో బలమైన గాలుపు వీస్తున్నాయి. దీంతో అనేక గ్రామాల్లో ఇండ్లపై చెట్లు కూలాయి. రేకుల షెడ్లు ధ్వంసమయ్యాయి. గ్రామాలను సందర్శించి బాధితులకు భరోసా కల్పించాల్సిన రెవెన్యూ అధికారులు కనీసం కన్నెత్తి చూడకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నల్లబెల్లి మండలంలోని మూడుచెక్కలపల్లెకు చెందిన పోరిక తారమ్మ ఇంటిపై మంగళవారం రాత్రి ఈదురుగాలులతో భారీ వృక్షం కూలింది. దీంతో ఇల్లు పూర్తిగా దెబ్బతిన్నది. అలాగే, మాలోత్ భద్రు ఇంటిపై చెట్టు కూలింది. బుచ్చిరెడ్డిపల్లెలో గుగులోత్ బాలాజీ, పల్లకొండ సమ్మక్క రేకుల షెడ్ల పైకప్పులు ఎగిరిపోవడంతో నిలువ నీడలేక బాధిత కుటుంబాలు అల్లాడిపోతున్నాయి. ఎర్రచెరువుతండాలో పలు ఇండ్లపై చెట్లు పడిపోవడంతో ధ్వంసమయ్యాయి. బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రాయపర్తిలో మాట్లాడుతున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

రైతు ప్రయోజనాల కోసమే కేంద్రాలు : ఎమ్మెల్యే

రాయపర్తి, ఏప్రిల్ 9: రైతు ప్రయోజనాల కోసమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని రాయపర్తి, బురహన్‌పల్లి, కొలన్‌పల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సత్యశారద, జిల్లా అధికారులతో కలిసి ప్రారంభించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్‌డీవో కౌసల్యాదేవి, జిల్లా సహకార శాఖాధికారి నీరజ, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్‌నాయక్, ఏవో వీర భద్రం, ఎంపీవో ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. కాగా, మండలకేంద్రంలోని రైతు వేదికలో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి రాక కోసం కలెక్టర్, అదనపు కలెక్టర్, డీఆర్‌డీవో తదితరులు గంటల తరబడి వేచి ఉన్నారు. ఉదయం 10.30 గంటలకే ఉన్నతాధికారులు చేరుకున్నారు. 11 గంటలకు ప్రారంభోత్సవం ఉంది. కానీ, ఎమ్మెల్యే మధ్యాహ్నం ఒంటిగంటకు వచ్చారు. అనివార్య కారణాల వల్ల అలస్యమైనట్లు యశస్వినీరెడ్డి చెప్పడం కొసమెరుపు.

రోడ్డుపై వంట చేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

వంట గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి

- సీపీఎం జిల్లా కమిటీ సభ్యుల డిమాండ్
- రోడ్డుపై కట్టెల పొయ్యితో వంట చేస్తూ నిరసన

నర్సంపేట/కరీమాబాద్, ఏప్రిల్ 9: కేంద్ర ప్రభుత్వం వెంటనే వంట గ్యాస్ ధరలు తగ్గించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్ డిమాండ్ చేశారు. గ్యాస్ సిలిండర్‌పై రూ. 50 పెంపును నిరసిస్తూ బుధవారం నర్సంపేటలోని అమరవీరుల స్తూపం వద్ద సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు రోడ్డుపై కట్టెల పొయ్యి పెట్టి వంట చేసి వినూత్నంగా నిరసన తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన 11 ఏళ్లలో పెట్రో ధరలను విపరీతంగా పెంచి సామాన్యుల నడ్డి విరిస్తున్నదని ధ్వజమెత్తారు. ఇప్పటికే నిత్యావసరాల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలపై కేంద్రం గ్యాస్ ధర పెంచి మరింత భారం మోపడం దారుణమన్నారు. కార్యక్రమంలో గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, కల కోట అనిల్, ఎండీ ఫరీదా, వజ్జంతి విజయ, బిట్ల స్వప్న, నాగమణి, జగన్నాథం, కార్తీక్, వెంకన్న, యాకలక్ష్మి పాల్గొన్నారు. అలాగే, వంట గ్యాస్ ధర పెంపును సీపీఎం జిల్లా కార్యదర్శి రంగయ్య వరంగల్‌లో ఒక ప్రకటనలో ఖండించారు. పెట్రో, నిత్యావసరాల ధరలను నియంత్రించడంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వంట గ్యాస్ ధర తగ్గించకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న నామాల సత్యనారాయణ

రైతులకు నష్ట పరిహారం అందించాలి

నర్సంపేట, ఏప్రిల్ 9: అకాల వర్షాలతో పంట నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ డిమాండ్ చేశారు. పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారుల ద్వారా సర్వే చేయించి పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. పరిహారం అందించే వరకూ దశల వారీగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, మండల మాజీ అధ్యక్షుడు మచ్చిక నర్సయ్యగౌడ్, క్లస్టర్ బాధ్యులు మోతె పద్మనాభరెడ్డి, మోటూరి రవి, కొడారి రవన్న, కట్ల సుదర్శన్, తాళ్లపల్లి రాంప్రసాద్, బీరం మాధవరెడ్డి, రవి, వల్లా కరుణాకర్‌గౌడ్, మునేందర్, భిక్షపతి, గోవర్ధన్, రాజిరెడ్డి, వీరన్న, శంకర్‌లింగం, విజేందర్ పాల్గొన్నారు.

హోమియోపతి వైద్యాన్ని ఆదరించాలి

- దీర్ఘకాలిక వ్యాధులకు చెక్ ■ డాక్టర్ తారావర్షిణి



మట్టెవాడ, ఏప్రిల్ 9: పూర్వం నుంచి ఆచరణలో ఉన్న హోమియోపతి వైద్యాన్ని ప్రజలు ఆదరించాలని డాక్టర్ డి.తారావర్షిణి కోరారు. ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఆమె మాట్లాడారు. హోమియోపతి వైద్యంతో దీర్ఘకాలిక వ్యాధులు నయమవుతాయని చెప్పారు. అలర్జీ తదితర వ్యాధులకు హోమియోపతి చక్కగా పని చేస్తుందన్నారు. హోమియోపతి వైద్య వ్యవస్థ మా ప్రమే కాదని, ఒక జీవన విధానమన్నారు. ఈ వైద్యంలో సత్వర పరిష్కారాలు లేవు కానీ.. దీర్ఘకాలిక ఉపశమనం లభిస్తుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ, ప్రభావం, పరిశోధన, అధ్యయనాలు కలిగి ఉందన్నారు. భావితరాల ఆదర్శవంతమైన ఆరోగ్యానికి హోమియోపతి వైద్యమే కీలకంగా మారనుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

జాబ్‌మేళాకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

వరంగల్, ఏప్రిల్ 9: జాబ్‌మేళా నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేయాలని గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం ఆమె అధికారులతో సమీక్షించారు. ఈ నెల 11న ఎంకేనాయుడు కన్వెన్షన్ హాలో ఉదయం 9.30 గంటలకు జాబ్‌మేళా ప్రారంభం అవుతుందన్నారు. ఇందులో సుమారు 60 కంపెనీలు పాల్గొనే అవకాశం ఉందన్నారు. తాగునీటి వసతి, పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. సమీక్షలో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, రాజేశ్వర్, ఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, టీఎంసీ రమేశ్ పాల్గొన్నారు.

అధికారులు అలసత్వం వీడాలి

టీఎస్ బీపాస్ దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వీడాలని కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. టీఎస్ బీపాస్ దరఖాస్తుల పురోగతిపై ఆమె అధికారులతో సమీక్షించారు. టీఎస్ బీపాస్ చట్టం ప్రకారం దరఖాస్తు చేసిన 21 రోజుల్లో పరిష్కరించాలన్నారు. ఏదైనా షార్ట్ ఫాల్ ఉంటే దరఖాస్తుదారుడికి సమాచారం ఇవ్వాలన్నారు. 21 రోజులు దాటినా క్లియర్ చేయని టీపీఎస్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్‌ను ఆదేశించారు.

ఆస్తి పన్నుపై 5 శాతం రిబేట్

ఎర్లీ బర్డ్ స్కీంలో భాగంగా ముందస్తు ఆస్తి పన్ను చెల్లించి 5 శాతం రిబేట్ పొందేలా చర్యలు తీసుకోవాలని సీడీఎంఏ టీకే శ్రీదేవి ఆదేశించారు. బుధవారం ఆమె హైదరాబాద్ నుంచి మున్సిపల్ కమిషనర్లతో ఎర్లీ బర్డ్ స్కీంపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ స్కీంపై కమిషనర్‌లకు దిశానిర్దేశం చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను చెల్లించిన వారికి 5 శాతం రిబేట్ వర్తిస్తుందన్నారు. వరంగల్ నుంచి కమిషనర్ పాల్గొన్నారు.

జాబ్‌మేళా ఏర్పాట్లపై సమీక్షిస్తున్న కమిషనర్

సబ్‌స్టేషన్ ప్రారంభానికి 16 నెలలా..?

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సారంగపాణి

నల్లబెల్లి, ఏప్రిల్ 9: బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన సబ్‌స్టేషన్‌ను ప్రారంభించేందుకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి 16 నెలల సమయం పట్టిందంటే నియోజకవర్గ అభివృద్ధిపై ఆయనకు ఉన్న చిత్తశుద్ధి అర్థం అవుతున్నదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి విమర్శించారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని ఏజెన్సీ గ్రామాలకు చెందిన 1100 మంది పోడు రైతులకు ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు పంపిణీ చేసి, విద్యుత్ సౌకర్యం కోసం కొండాపూర్‌లో సబ్‌స్టేషన్ ఏర్పాటుకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కృషి చేశారన్నారు. మాధవరెడ్డి ఎమ్మెల్యేగా గెలిసి ఏడాదిన్నర పూర్తయినా ఇంతవరకు ఈ ప్రాంత రైతులకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వకపోగా.. సబ్‌స్టేషన్‌ను 16 నెలల తర్వాత ప్రారంభించడం బాధాకరమన్నారు. కరెంట్ కనెక్షన్ల కోసం కాంగ్రెస్ నాయకులు ఒక్కో స్తంభానికి రూ. 10 వేలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అలాగే, మండలంలో 14 బీటీ రోడ్లు మంజూరై పనులు పురోగతిలో ఉన్నా పూర్తి చేయకుండా జాప్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా మండలాభివృద్ధిపై ఎమ్మెల్యే దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, నాయకులు గుగులోత్ సారయ్య, మాజీ ఎంపీటీసీ వైనాల వీరస్వామి, నాయకులు ఉన్నారు.

మాట్లాడుతున్న బానోత్ సారంగపాణి

సబ్సిడీ యంత్రాల అక్రమాలపై విచారణ జరపాలి

నర్సంపేట, ఏప్రిల్ 9: సబ్సిడీపై యంత్ర పరికరాల్లో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరపాలని తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి కోరారు. ఈ మేరకు బుధవారం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ఉమారాణిని కలిసి తెలంగాణ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వం నర్సంపేట నియోజకవర్గానికి రూ. 75 కోట్ల సబ్సిడీ యంత్రాలు మంజూరు చేసిందన్నారు. పట్టణంలోని సిరి ఆగ్రోస్ ఇంజినీరింగ్, పాషా ఇంజినీరింగ్ వర్క్‌షాపులు, మహేంద్ర ట్రాక్టర్, జాన్‌డీర్ ట్రాక్టర్ షోరూం యజమానులు ఈ యంత్ర పరికరాల సరఫరాకు వ్యవసాయ శాఖ అధికారులతో ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. యజమానులు నాణ్యతలేని పరికరాలను తీసుకొచ్చి రైతులకు అంటగడుతున్నారని ఆరోపించారు. కొందరు రైతుల డాక్యుమెంట్స్‌ను వారే తయారు చేసి రైతులకు పరికరాలు అందజేసినట్లు చూపిస్తూ కోట్ల రూపాయల అవినీతికి పాల్పడుతున్నారని తెలిపారు. వెంటనే ఉన్నతాధికారులు విచారణ జ